
తెలంగాణ గాడ్గే రజక సంఘం నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూరే బ్రహ్మయ్య

## తెలంగాణ గాడ్గే రజక సంఘం మహిళా కార్యవర్గం

మన్సూరాబాద్, అక్టోబర్ 4: రాబోయే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు రజక మహిళలకు తగినన్ని సీట్లు కేటాయించాలని తెలంగాణ గాడ్గే రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూరే బ్రహ్మయ్య కోరారు. నాగోల్, సాయినగర్‌కాలనీలోని తెలంగాణ గాడ్గే రజక సంఘం సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నిర్వహించి నూతన మహిళా విభాగాన్ని ఎన్నుకున్నారు. సంఘం రజక మహిళా విభాగం గ్రేటర్ అధ్యక్షురాలిగా బంగారు గీత, ప్రధాన కార్యదర్శిగా పెద్దవూరే కవిత, సంయుక్త కార్యదర్శిగా కె.రత్నం, మహేశ్వరం నియోజకవర్గం అధ్యక్షురాలిగా కె.లత, ఎల్బీనగర్ ఉపాధ్యక్షురాలిగా ఎస్.సరిత, ఉప్పల్ నియోజకవర్గం ప్రధానకార్యదర్శిగా బి.భాగ్య, ఉపాధ్యక్షురాలిగా జి.సుజాతను నియమించి నియామక పత్రాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా పెద్దవూరే బ్రహ్మయ్య మాట్లాడుతూ.. రజకులకు ప్రాతినిధ్యం కల్పించే పార్టీలకే వచ్చే ఎన్నికల్లో తాము మద్దతు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగిళ్ల యాదగిరి, పగిళ్ల వెంకటేశ్, బి.గీత, ఎస్.రేణుక, ధనతులసి, ప్రేమలత, ప్రియాంక, సుమలత తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీ తనిఖీ

రామంతాపూర్, అక్టోబర్ 4: హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెంకట్‌రెడ్డి నగర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని బుధవారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలో హా జ రు పట్టిక,ఓపీ,స్టాక్,జెస్వై జేఎస్కే, ఇఎన్సి , ఇమ్యునైజేషన్ రిజిస్టర్లును తనఖీ చేశారు. అదే విధంగా ఫార్మసీస్టోర్‌ను ,ల్యాబ్ ఓటిని చూశారు.ఈ ఔషధి, పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DIST. AT L.B. NAGAR**
**I.A.No. 278 of 2022**
**in**
**O.S.No. 255 of 2022**
**Between:**
Tadwai Krishna Reddy ...Petitioner/Plaintiff
And
Jalla Satish & others ...Respdts/Defendants
To
R-2: Boya Ravi Kumar alias Srikanth, S/o. Not known to the Plaintiff, R/o. Plot No. 204, 205, Doctor's Colony, Hayath-nagar, Rangareddy Dist., 501 505.
Whereas the Plaintiff has filed the above Suit against you and others for perpetual Injunction and you are avoiding to receive the notice in the above case.
Take notice that the above case is posted to 13-10-2023 at 10-30 a.m. for your appearance, and make it convenient to appear in the above Hon'ble Court, failing which the matter will be decided as per law.
//By order//
**M/s. Syed Shabbir Hussain,**
**A. Janardhan,**
**Syed Sameer,**
**Syed Khadeer Pasha**
Advocates
**Ph. No. 9848996040 & 7989719610.**

**IN THE COURT OF THE IV ADDL. SENIOR CIVIL JUDGE, R.R. DIST. AT L.B. NAGAR**
**O.S.No. 255 of 2022**
**Between:**
Tadwai Krishna Reddy ...Plaintiff
And
Jalla Satish & others ...Defendants
To
D-2: Boya Ravi Kumar alias Srikanth, S/o. Not known to the Plaintiff, R/o. Plot No. 204, 205, Doctor's Colony, Hayath-nagar, Rangareddy Dist., 501 505.
Whereas the Plaintiff has filed the above Suit against you and others for perpetual Injunction and you are avoiding to receive the Summons in the above case.
Take notice that the above case is posted to 13-10-2023 at 10-30 a.m. for your appearance, and make it convenient to appear in the above Hon'ble Court, failing which the matter will be decided as per law.
//By order//
**M/s. Syed Shabbir Hussain,**
**A. Janardhan,**
**Syed Sameer,**
**Syed Khadeer Pasha**
Advocates
**Ph. No. 9848996040 & 7989719610.**

## కొబ్బరికాయల విక్రయానికి వేలంపాట

వనస్థలిపురం, అక్టోబర్ 4: సాహెబ్‌నగర్ త్రినేత్రాంజనేయ దేవస్థానంలో కొబ్బరికాయల విక్రయానికి వేలపాట నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న ఈ దేవాలయంలో ఏడాది పాటు కొబ్బరికాయలు విక్రయించేందుకు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఔత్సాహికులు ఈ నెల 10న జరిగే బహిరంగ వేలంపాటలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. పూర్తి వివరాలకు సాహెబ్‌నగర్‌లోని దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.

# హయత్‌నగర్ వరకు మెట్రో..

- ఎల్బీనగర్‌ను రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం
- ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, చిత్రంలో కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, తదితరులు

హయత్‌నగర్, అక్టోబర్ 4: సీఎం కేసీఆర్ హయాంలో హయత్‌నగర్ వరకు మెట్రో రైలును పొడిగించనున్నామని, ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యమని ఎంఆర్‌డీసీఎల్ చైర్మన్, ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లో రూ.9.50 కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డితో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హయత్‌నగర్ డివిజన్‌లోని బెంజ్ షోరూం నుంచి జగదాంబ కాలనీ మీదుగా రాఘవేంద్రనగర్ వరకు రూ.కోటి 44 లక్షలతో సివరేజ్ వాటర్ లైన్స్ పనులకు, నేషనల్ హైవే కాలనీ నుంచి జగదాంబ కాలనీ వరకు రూ.18.20 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు, శారదానగర్ కాలనీ నందు రూ.21.50 లక్షలతో 300 ఎంఎండయా ఎస్.డబ్ల్యూజీ పనులకు, ముదిరాజ్ కాలనీ నందు రూ.కోటి 83 లక్షలతో 300/250 ఎంఎండయా యూజీడీ పనులకు శంకుస్థాపన, పీఅండ్‌టీ కాలనీ నందు రూ.80 లక్షలతో యూజీడీ పైపులైన్ల కోసం శంకుస్థాపన, సాయిబాబా కాలనీ నందు రూ.20.80 లక్షలతో 200 ఎంఎం డయా ఎస్‌డబ్ల్యూజీ పనులకు, లక్ష్మీప్రియ కాలనీ నందు రూ.75 లక్షలతో 450 ఎంఎం డయా ఆర్‌సీసీ ట్రంక్‌లైన్ పనులకు శంకుస్థాపన, గజ్జి పుల్లయ్య కాలనీ నందు రూ.43.80 లక్షలతో 200 ఎంఎం డయా ఎస్‌డబ్ల్యూజీ పనులకు, సత్యనారాయణ కాలనీ నందు రూ.20 లక్షలతో యూజీడీ పనులకు, మారం అపార్ట్‌మెంట్ వెంకటాద్రి కాలనీ నుంచి గాయత్రినగర్ కాలనీ వరకు రూ.81 లక్షలతో నూతన సీసీ రోడ్డు పనులకు, సావితిభాయి పూలే కాలనీ నందు రూ.21 లక్షలతో 200 ఎంఎం డయా యూజీడీ పనులకు, పరమేశ్వర కాలనీ నందు రూ.46 లక్షలతో 250/200 ఎంఎం డయా యూజీడీ పనులకు, సూర్యనగర్ కాలనీ నందు రూ.12.60 లక్షలతో 200 ఎంఎం డయా యూజీడీ పనులకు, సత్యనగర్ కాలనీ నందు రూ.13 లక్షలతో 200 ఎంఎం యూజీడీ పనులకు శంకుస్థాపన, వసంత్‌నగర్ కాలనీ నందు రూ.30 లక్షలతో 300, 200 ఎంఎం డయా ఎస్‌డబ్ల్యూజీ పనులకు, కాస్‌బాగ్ కాలనీ నందు రూ.30 లక్షలతో 300 ఎంఎం డయా ఎస్‌డబ్ల్యూజీ పనులకు శంకుస్థాపన చేశామని వివరించారు. ఎల్బీనగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నగరంలోనే ఓ రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, మాజీ అధ్యక్షుడు గుడాల మల్లేశ్ ముదిరాజ్, ఉపాధ్యక్షులు గుజ్జ జగన్మోహన్‌రెడ్డి, ఏర్పుల దేవప్రసన్న కుమార్, ఎల్బీనగర్ వాటర్ వర్క్స్ 10ఏ జనరల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు సింగిరెడ్డి మల్లీశ్వరిరెడ్డి, భాస్కర్ సాగర్, గుత్తా లక్ష్మారెడ్డి, దీపావళి శ్రీకాంత్, ఇంద్రకరణ్‌రెడ్డి, డ్యాగల రాకేశ్ కుమార్, సైకిలాబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా..


చంపాపేట, సెప్టెంబర్ 4: నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే మరింత అభివృద్ధి చేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ చంపాపేట డివిజన్ సీనియర్ నాయకులు రేండ్ల సారయ్య, రేండ్ల శివ బుధవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని.. ప్రతిపక్షాల మోసపూరిత హామీలకు లొంగొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, కర్మన్‌ఘాట్ హనుమాన్ ఆలయ ధర్మకర్త మధుసాగర్, యూత్ నాయకుడు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.


సారయ్య, శివకు బీఆర్‌ఎస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

# మహిళా అభ్యున్నతికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి

- దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి

మన్సూరాబాద్, అక్టోబర్ 4: నాయకులు, కార్యకర్తలు కాలనీల్లో ఇంటింటా తిరుగుతూ మహిళా అభ్యున్నతి కోసం బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సతీమణి జయచంద్రారెడ్డి చారిటబుల్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డి తెలిపారు. మన్సూరాబాద్‌లోని మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి కార్యాలయంలో బుధవారం ఆమె బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పది సంవత్సరాల కాలంలో మహిళల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళల పింఛన్లు, గర్భిణులకు అందజేస్తున్న కేసీఆర్ కిట్లు తదితర పథకాల వలన ఎంతో మంది మహిళలకు లబ్ధి చేకూరిందని తెలిపారు. మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి మాట్లాడుతూ.. మన్సూరాబాద్ డివిజన్‌లోని కాలనీల్లో గడగడపకూ పాదయాత్ర నిర్వహించి మహిళలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతను వివరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, కర్మన్‌ఘాట్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్‌పర్సన్ పోచబోయిన ఈశ్వరమ్మయాదవ్, మాజీ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షులు పోచబోయిన జగదీశ్‌యాదవ్, టంగుటూరి నాగరాజు, చెంగల్ చంద్రమోహన్, చంద్రశేఖర్ ఆజాద్, భాస్కర్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మన్సూరాబాద్‌లో నిర్వహించిన సమావేశానికి హాజరైన జయచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ దేవిరెడ్డి కమలా సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, తదితరులు

**IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE-CUM II ADDI METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR**
**O.S. No. 654 of 2023**
Between
1) Yamsani Laxman, S/o. Y Dasharatham,
2) Yamsani Raghava Krishna, S/o. Y. Laxman,
Both are residents of Flat No. 101, Road No.3, Laxmi Narayana nivas, Laxmi Nagar Colony, Saroor nagar, LB.Nagar, Ranga reddy, Telangana-500035 ...Plaintiffs
AND
1) All concerned.
2). The Tahsildar, Mandal Revenue Office, Saroor Nagar, Ranga Reddy District, Hyderabad-500035 ...Defendants
To.
D1). All concerned:
Whereas the above named Plaintiffs have filed the above suit against the Defendants, praying above Hon'ble Court to pass Judgment & Decree in their favour as under:
to declare the Plaintiffs as the Legal heirs of late Y.Meena.
You the above named Defendant No.1 take notice that, the above case is posted on 30-10-2023 at 10.30 AM for your appearance and written statement if any, and if you failed to appear before the above Hon'ble Court either in person or through advocate, the matter will be decided in your absence.
//BY THE ORDER OF THE COURT//
Counsel for the Plaintiff
K. VENUMADHAV & K. SREENIVAS
ADVOCATES,
H.no.11-6-141, Saroor Nagar,
Hyderabad-500035. Cell No. 9440129813